

ఏడీ సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

విద్యారణ్యపురి: హనుమకొండలోని డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఆయనను విద్యాశాఖ ఫోరం కార్యదర్శి జంగం రాజేశ్వర్, బాధ్యులు అభినందించారు.

ప్రతీఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలి

హన్మకొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య పిలుపునిచ్చారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను బుధవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 నుంచి ప్రతిఒక్కరు వారికి నచ్చిన చోట జాతీయ పతకాన్ని ఆవిష్కరించవచ్చని ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల బాబు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల అర్జున్, కోశాధికారి మంత్రి చాణిక్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏనుట్ల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, ప్రతినిధులు జన్ను సాయి ప్రసన్న, జన్ను దుర్గేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.



హన్మకొండ చౌరస్తా: జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు

జాతీయ జెండాతో సమైక్యత చాటాలి

హన్మకొండ చౌరస్తా: భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ సమైక్యత, సమగ్రతను చాటి చెప్పాలని భారత్ వికాస్ పరిషత్ హనుమకొండ శాఖ అధ్యక్షుడు సుధీర్‌కుమార్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో బీవీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ప్రదర్శించారు. కార్యక్రమంలో బీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అగర్వాల్, సభ్యులు జయపాల్‌రెడ్డి, రామానుజస్వామి, వాకర్స్ సంఘం సభ్యులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటిపై జెండా ఎగురవేయాలి

కాశిబుగ్గ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దేశభక్తి ఉట్టిపడేలా ప్రతిఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఓసిటీలోని తన నివాసంపై జాతీయ జెండాను బుధవారం ఎగురవేసి సెల్యూట్ చేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని విద్యార్థులు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ఇంటర్ విద్య అధికారి గోపాల్, నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ సీహెచ్.అన్వేష్, పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ వసుధ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత మధు, నెహ్రూ యువకేంద్రం సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతకాన్ని ఎగురవేసిన అరూరి రమేష్

హసన్‌పర్తి: ప్రశాంత్‌నగర్‌లోని తన ఇంటిపై మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, పీఏసీఎస్ చైర్మన్ వనంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏకాంతం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కోటలో జాతీయ జెండాల పంపిణీ

ఖిలా వరంగల్: హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్ పడమర కోట జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ 37, 38వ డివిజన్ల అధ్యక్షులు నాంద్రె అమర్‌నాథ్, అంకాల జనార్దన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో అరుణ్, రాజేందర్, కోటి, సుంకరిరాజు, స్వర్ణజ, అప్పాల నాగేష్, నర్సింగం, రవీందర్, వెంకటస్వామి, అనిల్, రాజేశ్వరి పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో..

వరంగల్ చౌరస్తా: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వరంగల్ 28వ డివిజన్‌లో పిన్నావారి వీధిలో స్థానిక కార్పొరేటర్ గందె కల్పన, బీజేపీ నాయకుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రామిని సుమన్, జల్లిపల్లి మురళీధర్ చారి, నేరెళ్ల లక్ష్మణ్ కుమార్, దామోదర్, లోకేష్, కార్తీక్ పవన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళలు, బాలికల రక్షణకు 'సఖి'

వరంగల్: మహిళలు, బాలికల రక్షణ, భద్రత కోసం సఖి కేంద్రం అండగా ఉంటోందని సఖి సెంటర్ కౌన్సెలర్ నూర్జహాన్ అన్నారు. 14వ డివిజన్ ఏనుమాముల బాలాజీనగర్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో నూర్జహాన్, కేస్ వర్కర్ తిరుమల మాట్లాడుతూ సఖి సెంటర్ 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అన్నారు. బాధితులు సఖి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆర్పీ అనిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కాజీపేట రూరల్: కాజీపేట దర్గా ప్రాంతంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ కేస్ వర్కర్ వినీల మాట్లాడుతూ బాధిత మహిళలు, బాలికలు 181, 0870 2452112 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. దర్గా మహిళా సంఘం రిసోర్స్ పర్సన్ నాగరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

500 మీటర్ల జెండాతో తిరంగా ర్యాలీ



భారీ జాతీయ జెండాతో ర్యాలీ

విద్యారణ్యపురి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నయీంనగర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. 500 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్, వరంగల్ మహానగర సంయుక్త కార్యదర్శి హరిచరణ్, జోనల్ ఇన్‌చార్జ్‌లు శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, మనోజ్, భరత్, రాహుల్, రేవంత్, జీవన్, తిరుపతి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: హనుమకొండ జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఇన్‌చార్జ్ అధికారి రాంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అక్టోబర్ 13వ తేదీలోపు telanganaepass.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు

హన్మకొండ అర్బన్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మను హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.విజయచందర్‌రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాస్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయండి

వరంగల్ లీగల్: సామాజిక న్యాయ పోరాటంలో బహుజన న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలని ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకుడు పొన్నం దేవ్‌రాజ్ పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో వరంగల్ బార్ అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం దేవ్‌రాజ్ మాట్లాడారు.

నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా..

విద్యారణ్యపురి: ప్రపంచంలో అత్యంత విలువైనది విద్య అని, తాను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చదువుకున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని బాసిత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో హనుమకొండకు చెందిన పింగిళి రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను బుధవారం పంపిణీ చేశారు.

యోగి కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం..

నయీంనగర్: ఇటీవల మరణించిన జర్నలిస్టు గొట్టిముక్కల యుగేందర్‌రెడ్డి (యోగి), ఆయన కుమార్తె ఆద్యరెడ్డి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు.

గీత కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తా..

ఖిలా వరంగల్: గీత కార్మికులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు హామీ ఇచ్చారు. ఈమేరకు వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని ఎల్లమ్మ తాళ్ల మండువా వద్ద 102 మంది గీత కార్మికులకు లాటరీ పద్ధతిలో స్థలాలను కేటాయించారు. ఆయన హాజరై లాటరీ తీసి గీత కార్మికులకు ఇంటి స్థలాల పత్రాలను అందజేసి మాట్లాడారు.

ఏనుమాముల ఇన్‌స్పెక్టర్‌గా రాఘవేందర్

వరంగల్: వరంగల్ ఏనుమాముల పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఏ.రాఘవేందర్‌ను నియమిస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న పులి రమేష్‌ను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్ సీఐగా బదిలీ చేస్తూ ఆయన స్థానంలో సీఎస్‌బీలో పనిచేస్తున్న రాఘవేందర్‌ను ఏనుమాములకు అటాచ్ చేశారు.

హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా చేరాలు

హసన్‌పర్తి: హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ వి.చేరాలు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సురేష్ వీఆర్‌కు బదిలీ కాగా, వీఆర్‌లో ఉన్న చేరాలును హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

నిబంధనలు పాటించని కళాశాలపై చర్య తీసుకోవాలి

విద్యారణ్యపురి: నిబంధనలను పాటించని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్య తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా డీఐఈఓ గోపాల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.

మల్లికాంబ సేవలు చిరస్మరణీయం

ఖిలా వరంగల్: పోలీసుల నిర్బంధాన్ని ధైర్యంగా ఎదుర్కొని విప్లవోద్యమానికి ఊపిరినిచ్చిన బండి మల్లికాంబ చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నేత చిన్న చంద్రన్న, పౌర హక్కుల సంఘం జిల్లా నేత రంజిత్, సీపీఐ (ఎంఎల్) నేత ఐలయ్య, ఏపీటీఎఫ్ నాయకుడు గుర్రాల వెంకటేశ్వర్లు, అభ్యుదయ కవి, గాయకుడు కొల్లూరి యోగానంద్ కొనియాడారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

వరంగల్ చౌరస్తా: పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నల్లెల రాజేందర్ అధ్యక్షతన అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నగర కమిటీ సమావేశం జరిగింది.

గోవిందరాజుల గుట్టపైకి రోడ్డు మార్గంపై పరిశీలన

వరంగల్ చౌరస్తా: వరంగల్‌లోని చారిత్రాత్మక గోవిందరాజుల గుట్టపైకి రోడ్డు మార్గం కోసం బుధవారం పరిశీలించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఏఈ దుర్గాప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు, ప్రొఫెసర్ సీఎస్ఆర్ఎస్ ప్రసాద్, తదితరులు గోవిందరాజుల గుట్ట, దేవాలయాన్ని సందర్శించారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

మడికొండ: మడికొండలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ భవనంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయుర్వేదిక్ డాక్టర్ జయప్రకాశ్ మాట్లాడుతూ ఆయుర్వేదిక్ మందులతో దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య

ఖిలా వరంగల్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వరంగల్ 39వ డివిజన్ ఏకశిలనగర్‌లో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వర్ధన్నపేట మండలం జమిల్‌పురం గ్రామానికి చెందిన దుబ్బు మాధవ్ (36), రాధిక దంపతులిద్దరు కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసి అప్పులయ్యాయి.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

ఖిలా వరంగల్: కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. బాధితుడు భూపాలపల్లి జిల్లాకు చెందిన రౌతు భూపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో మధ్యప్రదేశ్ ఉజ్జయినికి చెందిన ఉబైద్ ఉల్లాఖాన్‌ను అరెస్ట్ చేసి అతడి నుంచి ఆరు గ్రాముల బంగారం చైన్‌ను స్వాధీన చేసుకున్నట్లు సీఐ వివరించారు.